23.9.55

Rgd. N H. 45 Estd: 1925.
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 223
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శుక్రవారం
23—9—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

100479

శాసనసభ ప్రత్యేక సమావేశం

హయిద్రాబాద్, సెప్టెం 22
సప్లిమెంటరీ బడ్జెటును మంజూరు చేయుటకు శాసనసభ ముందుగల ఇతర ముఖ్యమైన బిల్లుల ఆమోదించవేయుటకు వచ్చే డిసెంబర్‌లో శాసనసభ ప్రత్యేక సమావేశం జరుపబడగలదు.
శాసనసభ ప్రత్యేక సమావేశం డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభమై ఒక నెల రోజులపాటు కొనసాగుతుంది. (యు-పి-ఐ)

మునిసిపల్ కార్పొరేషన్ల బిల్లుకు రాష్ట్రశాసనసభ ఆమోదం

కార్పొరేషన్ల లిసీకరణ త్వరలోనే సంభవం కాగలదని స్థానిక స్వపరిపాలనామంత్రి విశ్వాసం

హయిద్రాబాద్, సెప్టెం 22

రాష్ట్ర శాసనసభ వన్నెండురోజులపాటు చర్చజరిపి నేడు హయిద్రాబాద్ కార్పొరేషన్ బిల్లునుఆమోదించినది. 686 క్లాజులు, 21 షెడ్యూల్ లుగల ఈ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన సుదీర్ఘమైన బిల్లు అని చెప్పవలెను.

ఈ శాసనాన్ని అనుసరించి కార్పొరేషన్‌లకు నామినేట్ చేసే పద్ధతి అంతరింపగలదు. వయోజన ఓటు ప్రాతిపదికపై సంపూర్ణ ప్రజాస్వామికమైన కార్పొరేషన్‌లు యేర్పడగలవు.

న్యూసెన్స్‌పిటిషన్‌పై గేటు వన్నెను మినహాయించే ప్రతిపక్ష సవరణను హైదరాబాద్ కార్పొరేషన్ బిల్లును నేడు శాసనసభ ఆమోదించింది. రాష్ట్రంలోని వార్తాపత్రికలపై ఇప్పటికేవన్నెల భారం అధికంగానున్నదని న్యూసెన్స్ టాక్సుపై గేటువన్నెను రద్దుచేయడం ఇంకా ఈ భారాన్ని అధికంచేసినటులౌతుందని సభ్యులు వాదించారు.

కార్పొరేషన్‌ల పరిపాలనకుసంబంధించిన ప్రస్తుతశాసనాలను రద్దుచేసే ఈప్రాత్ర శాసనం బొంబాయి నగర మునిసిపల్ చట్టప్రతిపత్తిలో సిద్ధం చేయబడినది. ఇందు హైదరాబాదు మునిసిపల్ చట్టపు నిబంధనలు, లండన్ కార్పొరేషన్‌చట్టపు నిబంధనలు కొన్నిగ్రహింపబడినవి.

ఈబిల్లులో తీవ్రచర్చకు తరిలియిన క్లాజు హయిద్రాబాద్ నికింద్రాబాదు కార్పొరేషన్‌లనులీనంచేయుటద్వారా గ్రేటర్ హయిద్రాబాద్‌ను ఏర్పరచుటకు సంబంధించినది. బిల్లులో రెండు కార్పొరేషన్‌లను ఏకంచేయుటకు ప్రభుత్వానికి నేరుగా అధికారమివ్వబడినను ఈబిల్లును పరిశీలించిన సెలక్టు కమిటీ నాలుగింట మూడు ఓటుల కౌన్సిలర్లు ఇట్టిలీనీకరణకు అంగీకరించినచో గ్రేటర్ హయిద్రాబాద్‌ను ఏర్పరచుటకు అవకాశముండునటులక్రొత్త క్లాజును ప్రవేశపెట్టినది.

ఈచట్టాన్ని అనుసరించి కార్పొరేషన్ డైనందిన వ్యవహారాలలో ప్రభుత్వము జోక్యం చాలావరకు నడలింపబడినది. పూర్వపు శాసనాలలోవలెనే ఇందునూ కార్పొరేషన్‌లను రద్దుచేయుటకు ప్రభుత్వానికి అధికారము ఇవ్వబడింది. ఎక్కువ స్వపరిపాలన పద్ధతిలో స్వామ్యక సంస్థలుగా కార్పొరేషన్‌లు పరిపాలనను నడ్డర్థపంతంగా చేయుటకు ఇది ఎంతో తోడ్పడగలదని స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ గోపాల్‌రావు ఎక్బోటే వర్ణించారు.

ఉభయ నగరాలకు ఒకే కార్పొరేషన్ యేర్పరచబడేవర్షంలో 12 మంది జనానా భాగం ఒక కౌన్సిలర్ చొప్పున ఎన్నుకొనబడగలరు. జనాభా నిష్పత్తిపై వార్డులు కులముల వారికి సీట్లుకేటాయింపు. ఎన్నికల విధానము చాలావరకు సులభతరంచేయబడినది.

పన్నుల విచారణసంఘం సిఫారసులను అనుసరించి కార్పొరేషన్‌లకు గేటువన్నుతోనూ 7 పన్నులవసూలు చేసే అవకాశం ఇవ్వబడినది. యీ పన్నుల వసూలుపై ప్రభుత్వఆమోదం నుండునా పొందవలసిన అవసరంలేదు పన్నులనుచేయుటు, తగ్గించుటు మినహాయించుటకు కార్పొరేషన్లకు హక్కు ఉంటుంది. పన్నుచెల్లించువారి సౌకర్యార్థమై ఆస్తిపన్ను అర్థసంవత్సరానికి బదులుగా మూడునెలల కొకసారి కట్టే అవకాశం ఇందు ఇవ్వబడినది.

ఈబిల్లులోని మిగిలిఉన్న క్లాజుల పరిశీలనను 686 వరకు పూర్తిచేసి షెడ్యూలు 'ఎ' నుండి 'యు' వరకు కొన్ని సవరింపులుచేసినది. క్లాజువారీ చర్చ తర్వాత బిల్లు మూడవ పరిశీలన నూడా పూర్తియైనది.

బిల్లు తృతీయపరిశీలన సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు దేశపాండే మాట్లాడుతూ ఉభయ కార్పొరేషన్ల ఏకీకరణకై ప్రభుత్వం అనుసరించు దలుస్తున్న విధానం విజయవంతంకావాలనీ, లండన్‌లోవలె రెండు శ్రేణుల విధానాన్ని అవలంబించవలెనన్నారు. కార్పొరేషన్ల స్టాండింగ్ కమిటీలో అన్నిపక్షాలకు నిష్పత్తి ప్రాతినిధ్యం ఉండాలనీ, స్టాండింగ్‌కమిటీలకు కార్యవర్గఅధికారాలుఉండాలనీ దేశపాండే కోరారు- కేంద్ర ఆదాయపు పన్ను వసూళ్ళుమంత్రి రాష్ట్రాలకు వాటా లభించినట్లే సేల్స్‌టాక్సు వసూళ్ళు మంత్రి కార్పొరేషన్‌లకు కొంతభాగం లభించాలని వీరు అన్నారు.

స్థానిక స్వపరిపాలనా మంత్రి గోపాల్‌రావు ఎక్బోటే కార్పొరేషన్‌ల ఏకీకరణ సమస్యపట్ల ప్రతిపక్షసభ్యుల ధోరణి విచిత్రంగాఉన్నదని అన్నారు. ఒకవైపు ఏకీకరణనతర్కిస్తూనే మరోవైపు దానికి సంబంధించిన క్లాజు వ్యతిరేక సవరణలు ప్రతిపాదిస్తున్నారని విమర్శించారు.

ప్రభుత్వ విధానం కార్పొరేషన్‌ల ఏకీకరణ సమస్యపై స్పష్టంగాఉన్నది. అది వీలయినంత త్వరలో గ్రేటర్ హయిద్రాబాద్‌ను ఏర్పరచ దలుస్తున్నది. కార్పొరేషన్‌ల ఇష్టంలేకున్నా బలవంతంగా ఈ ఏకీకరణను ప్రభుత్వం తేగలదని కాదు. కార్పొరేషన్లు స్వతహాగా ఇందుకు అంగీకరించేరోజు ఎక్కువ దూరంలో లేదు.

కార్పొరేషన్ల స్థాయి సంఘాలలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన విధంగా నిష్పత్తి ప్రాతినిధ్య విధానం ప్రవేశపెట్టిన వ్యవహారాలు సవ్యంగా జరుగలోపు, స్థానిక స్వపరిపాలనా మంత్రి తృతీయ పరిశీలనకు సమాధానమిచ్చిన తర్వాత బిల్లు ఆమోదింపబడి శాసనసభ సమావేశం రేపు మధ్యాహ్నం 2-30 గంటలకు వాయిదా వేయబడినది.

(యు-పి-ఐ)

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:-

రాష్ట్రంలో అద్దకపు గృహాల ఏర్పాటు

అస్పృశ్యతాని వారణకై కేంద్రంనుండి రు. 148 వేల సహాయం

హయిద్రాబాద్, సెప్టెం 22

హయిద్రాబాదు సెంట్రల్ జైలులో ఉంచబడిన కమ్యూనిస్టు ఖయిదీలు ఆగస్టు 15వ తేదీన రెండుపూటల భోజనాన్ని మానుకొని ఆవిధంగా మిగిలిన మొత్తాన్ని గోవా విముక్తి ఉద్యమానికి ఇచ్చారని రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో హోంమంత్రి బిందూ తెలిపారు. ఈ విధంగా మిగులుబాటైన మొత్తంలు- 20-3-3-

ఇంకొక ప్రశ్నకు హోంమంత్రి సమాధానమిస్తూ సాముదాయక జరిమానాలుగా వసూలుచేయబడిన డబ్బు రోడ్లు, పాఠశాలల భవనాలు, కాపులనిర్మాణానికై వినియోగింపబడినదని ఇట్టి సాముదాయక జరిమానాల డబ్బుతోనే హయిద్రాబాద్ ప్రభుత్వము 1955 ఏప్రిల్‌లో వరంగల్‌కు రు. 5 వేల మంజూరుచేసినదని చెప్పారు.

పోలీసుదర్యాప్తుకు ముందు ప్రభుత్వం లాగుకొన్న బీడర్ జిల్లాలోని కాంగ్రెస్ సత్యాగ్రహుల ఆస్తుల తిరిగి ఇచ్చేవిషయం ఆలోచిస్తున్నదని ఈ సంవత్సరంలో జిల్లాకలెక్టరుమండి కొన్ని సిఫారసులు అందినవని బిందూమరొకప్రశ్నకు సమాధానమిచ్చారు. గత జూలై 5వతేదీన కొమురయ్య మరికొందరు కమ్యూనిస్టులు వరంగల్‌లో అరెస్టు చేయబడినారని వీరు మరణించే లోపే వదలివేయబడిన మందంద పోలీసులు వీరిని హింసించడమే కాక ఇరుగక లేదని హోంమంత్రి ధృవీకరించారు.

హయిద్రాబాద్ రాజప్రముఖ నిజాంమండి శరణార్థుల పన్ను ఏదీ వసూలు చేయబడుటం లేదని వీరికి నలభై శరణార్థులు కలవని స్థానిక స్వపరిపాలనా మంత్రి ఎక్బోటే తెలిపారు. నిజాంయొక్క స్థిరాస్తులపై మునిసిపల్ పన్నుల రూపేణా హయిద్రాబాదు కార్పొరేషన్ సిటా రు. 42857 వసూలుచేస్తున్నది.

హోంమంత్రి బిందూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1955 జనవరి మండి హయిద్రాబాద్ నగరములో అరుహత్యలు 609 దొంగతనాలు జరిగినవని హత్యలలో 67 శాతము దొంగతనాలలో 31 శాతము కనుగొనబడినవని వివరించారు.

నల్లగొండజిల్లాలో కల్లోల ముల కాలమందు 21 పోలీసుస్టేషన్‌లు ఏర్పరచబడినవి- వీనిలో 16 ఇంకా పని చేస్తున్నవి. ఇందు మూడింటిని రద్దుచేసే ఆలోచనగలదు.

ఇంకా అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ దినపత్రికలు సూడా ఇవ్వబడినవి:-

షెడ్యూల్డు కులములు జరియాతెగ లకిచెందిన విద్యార్థులకై నిజాం కాలేజీ అర్టు సైన్సు కళాశాలలోనూ కళాశాల లన్నిటియందు ఆర్టు సైన్సు కోర్సులలో ఐదు శాతము సీట్లు, వృత్తివిద్యా కోర్సులలో 8 శాతము సీట్లు ప్రత్యేకింపబడినవి. ఈ విద్యార్థులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్కాలర్ షిప్‌లు ఇస్తున్నవి 1954-55లో ఉస్మానియా విశ్వవిద్యాలయం రు. 12 వేలను షెడ్యూల్డు కులముల విద్యార్థినిధులకు పొందినది.

ఇటీవల అధికవర్షాలవల్ల నాందేడ్ జిల్లాక పేటలోని జన్మించిన ఇండ్లు కూలినవి. 1954-55లో ముప్పది అద్దకపు గృహాలకు మంజూరి ఇవ్వబడినది. వర్తమాన సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వము 15అద్దకపుగృహాలకు మంజూరు ఇచ్చినది. ప్రతిఅద్దకపు ఇంటికి రు. 2 వేల ఋణం, రు. 3 వేల వర్కింగ్ క్యాపిటల్ 15 వందలు శాశ్వతఖర్చుకు ఇవ్వబడుతవి. దీక్ష కళాశాలలకై 1954-55లో రు. 51487 మంజూరు చేయబడినది.

రాష్ట్రములో అస్పృశ్యతా నివారణకై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి రు. 148 వేల ఇచ్చినది. 1954-55లో రాష్ట్రప్రభుత్వము హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు రు. 1054850 సికింద్రాబాద్ మునిసిపాలిటీకి రు- 444557 ఆర్థిక సహాయాన్ని ఇచ్చినది.

నగర ఆరోగ్యం

హయిద్రాబాద్ కార్పొరేషన్ కృషి

హైదరాబాద్, సెప్టెం 22

హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ జారీచేసిన ఒక ఆరోగ్య బులిటిన్ క్రిందిభాగంగా పేర్కొన్నది. "1955 ఆగస్టు మాసంలో 1895 మగ, 1755 ఆడశిశువులు జన్మించారు. అదే కాలంలో హైదరాబాద్‌లో 288 మగా, 336 ఆడశిశువులుగనిపోయారు. జనన రేటు వెయ్యికి 50.94, మరణరేటు 7.18 వుంది. టైఫాయిడ్‌కు 982, డిప్తీరియాకు 739 ఇనాక్యులేషన్లుయివ్వబడినవి-

డిప్తీరియా 35 మరికి సోకగా ఆరుగురు చనిపోయారు- టైఫాయిడ్ 36 మరికి సోకగా ఒకరు చనిపోయారు- 4836 మరికి వేక్సినేషన్లు యిచ్చారు. అందు 1202 మరికి మొదటిసారిగాను 3634 మరికి రెండవసారిగాను వేక్సినేషన్లు యివ్వబడినవి.

ఆగస్టునెలలో పనికిరాని 1610 తక్కలు హయిద్రాబాద్ నగరంలో నాశనంకావింపబడినవి-

87 ప్రాంతాలలో యిండ్లు, గుడిసెలలో "లిషా" మిషన్‌తో క్రిమిహరులు చల్లబడినవి.

కార్మిక సంక్షేమ కేంద్రాలు

ఆగస్టుమాసంలో మునిసిపల్ కార్మికసంక్షేమ కేంద్రాలకు 1 మండి 12 సంవత్సరాల వరకు వయస్సుగల పిల్లలు 4337 మరు హాజరైనారు- 825 మరి పిల్లలకు రక్షక ఆహారములు యివ్వబడినవి. పాలుతాగు పిల్లలు కార్మికగృహాలలోనికి 1641 తల్లులు జరిపి వైద్యసలహాఇచ్చారు.

102 మరు తల్లులు, 867 మరు పిల్లలకు స్వల్పచికిత్సలు చేయబడినవి- 452 మరు తట్టుకరగకుండుట హాజరైనారు- పిల్లలకు 3403 సార్లు స్నానాలుచేయించుటం జరిగింది

ఆరు పిల్లలసంక్షేమ కేంద్రాలలో ప్రసవానికిముందు 2020 స్త్రీలుండి, ప్రసవానంతరం 71 మందికి చికిత్సచేయడం జరిగింది- 8652 మరు పిల్లలకు పాలు, 6477 మరికి క్షీరాన్నము సరఫరా చేయబడినవి. మూడు కేంద్రాలలో 215 మరి ప్రసవాలకు ఏర్పాట్లుచేయబడినవి- రక్తహీనతగల 652 మరుతల్లులకు ఉచితఇంజక్షన్లు యివ్వబడినవి- పాలుతాగుపిల్లలు 2272 పర్యటనలు జరిపి వైద్యసలహాయిచ్చారు. 4232 మరు పిల్లలకు స్నానాలుచేయించుటం జరిగింది

రాష్ట్రాలకు ఆర్థిక సహాయం

లోకసభలో పల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ద్వితీయ ప్రణాళిక వ్యవధిలో ఆయాప్రాంతాల అవసరములనుబట్టి, వ్యవసాయప్రాధ్యాన్యతల సంఖ్యనుబట్టి హయిద్రాబాదు, బిహార్, అస్సాం, మద్రాసు రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయంచేయడానికిపూనుకొనియుండినట్లు యీరోజు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అన్నారు.

ప్రస్తుత కళాశాలలను బలపరచేందుకు క్రొత్త వ్యవసాయకళాశాలలను ప్రారంభించేందుకు పంజాబ్, పెప్సు, మైసూరు, అస్సాం, మధ్యప్రదేశ్, మధ్యభారత్, బిహార్ ప్రభుత్వాలు కేంద్రాన్ని ఆర్థికసహాయం అర్థించాయని కూడా ఆయన తెలిపారు.

రు. 70 లకు శిశు విక్రయం

లక్నో, సెప్టెం 22

దారిద్ర్యంతోనూ, వ్యాధితోనూ బాధపడుతున్న ఒక తల్లి తన ఆరునెలల వయస్సుగల శిశువును తన ప్రాణాన్ని కాపాడుకోవడానికి గాను కళకారం అలహాబాద్‌కు చెందిన ఒక ధనిక స్త్రీకి రు. 70కు విక్రయించినది.

ఈ విషయం తెలిసిన తరువాత పోలీసులు ఆ శిశువును, కొన్ని ధనిక స్త్రీని ఆకట్టిపడ్డకు తీసుకొనివచ్చారు. తల్లి శిశువును గుర్తించి అమ్మిన విషయాన్ని ధృవపరిచింది.

పోలీసులు వెళ్ళిపోయారు. ఆ ధనిక స్త్రీ శిశువును తీసుకొనివెళ్ళిపోయింది.

పోర్చుగీసు సైనికులు

గోవానుండి 800 మంది తిరుగు వ్రయాణం

సావంత్‌వాడి, సెప్టెంబర్ 22

గోవాలోని పోర్చుగీసుఅధికారులు 800 మంది సైనికులుగల ఒక పటాలాన్ని విస్పనంచించివేసినట్లుఅజాద్ గోమాంతకదళంద్వారా తెలిసింది. ఈచర్యకు కారణం ఇంకా అవగతంకాలేదు.

కళల ప్రోత్సహించే బాధ్యత ప్రజలది

శ్రీ శేషగిరిరావు చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి

హయిద్రాబాద్, సెప్టెం 22

"సాంస్కృతిక సమాజంలో ప్రజలే కళల ప్రోత్సహించాలి, అభివృద్ధి పరచాలి పూర్వకాలంలో రాజులు, నవాబులు సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం మొదలగు కళలకు ప్రోత్సాహమిచ్చేవారు. కాని నేడు రోజులుమారి ఆబాధ్యత ప్రజలపై పడినది." అని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేడు పత్రికాముఖంగా తెలిపారు.

అజంతా పావలియన్‌లో తెలంగాణా ప్రముఖచిత్రకారుడు శ్రీకొండపల్లి శేషగిరిరావుగారి చిత్రకళా ప్రదర్శనకు ముఖ్యమంత్రి నేడు ప్రారంభోత్సవంచేస్తూ అన్నమాటలువిని.

"నేటి సూతన వ్యవస్థలో ప్రజలే పరిపాలకులు. అందువల్ల ఈ బాధ్యత రాజులనుండి ప్రజల పైపు మారినది. ఇంతకన్నా ప్రధానమైన జాతినిర్మాణ కార్యక్రమాలలో ప్రభుత్వంనిమగ్నమై ఉన్నందున అది ఈ రంగంలో ఎక్కువగా చేయూతనివ్వవలసియున్నది.

ఈప్రదర్శనోత్సవానికి వైద్యఆరోగ్య శాఖలమంత్రి నవాబ్ మెహిది నవాజ్ జంగ్ అధ్యక్షతవహించారు. హయిద్రాబాద్ ఆర్టుసొసైటీఅధ్యక్షులగు విద్యాశాఖ కార్యదర్శి ఎల్. ఎస్. సుప్తా ప్రముఖ అతిథుల ఆహ్వానించి చిత్రకారుని పరిచయంచేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఎన్. నరోత్తమరెడ్డిగారి అభినందనలతో సమావేశం ముగిసినది.

శ్రీ శేషగిరిరావుగారు యువకులు, చిన్నతనంలోనే చిత్రకళలో విశేష నైపుణ్యాన్ని సంపాదించారు. కాంతి నికేతన్‌లో సందర్శకులాల్ లోనే పద్మ వీరు ఈ కళను అభ్యసించారు.

[యు-పి-ఐ]

హయిద్రాబాద్, సెప్టెం 22

రాష్ట్రప్రభుత్వం సేకరించిన రు. 2 కోట్ల ఋణం

ఆశించిన మొత్తంకన్నా అధికంగా వసూలు

హయిద్రాబాదు, సెప్టెం 22

హయిద్రాబాదు ప్రభుత్వము ఇటీవల సేకరించిన రు. 200 లక్షల ఋణానికి రు- 1257400 వరకు అధికంగా వసూలయినది.

దీంలో రు. 10283700 రాష్ట్ర పురపాలక శాఖము లోను మిగతా రు-10973700 రాష్ట్రసంస్థలోను పోగుకాబడినది. 1953-54లో రాష్ట్రప్రభుత్వం సేకరించిన రు.1.36 కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టులకయి ఖర్చు చేయబడినది.

భారత ప్రభుత్వం 1954-55లో సేకరించిన 3న్నర శాతము జాతీయరక్షణాభిక్షా ఋణానికి రాష్ట్రప్రభుత్వం రు. 50 లక్షలు ఇచ్చినది. రాష్ట్రంలో ఇతరశాఖ రు. 130 లక్షల విరాళాలు ఇవ్వబడినవి.

(యు. పి. ఐ.)

ఆంధ్ర శాసనసభ

రెండు బిల్లుల ఆమోదం

కర్నూలు, సెప్టెం 22

హుడాస్ బిల్డింగ్స్ (కాలు మరియు కిరాయా కంట్రోలు) ఆంధ్ర సవరణ బిల్లును ఆంధ్ర శాసనసభ నేడు ఆమోదించినది. అనుబంధపట్టం తీసివేసి అభుతో అంతరువవండగా ఈబిల్లుద్వారా చాలకి మూడు సంవత్సరాల కాలపరిమితి పొడిగించబడినది. దీనికి ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన రెండు సవరణలు వీగిపోయినవి. ఇంకాఆంధ్ర శాసనసభ ఆంధ్ర దేశసముల దెల్లింపు అయోగ్యతల తొలగింపు (సవరణ) బిల్లును ఆమోదించినది. ఇది నేషనల్ కేడెట్‌కోర్ ప్రాంతీయ సైన్యంలో చేరినందువల్ల కలిగిన శాసనసభ్యుల అయోగ్యతల తీసివేస్తుంది. రాష్ట్రపుద్యనిషేధ మంత్రి డా॥ ఎ. వి. నాగేశ్వరరావు ఆంధ్రలో ప్రస్తుతం 8082 నల్లమందు అలవాటుగలవారు ఉన్నారని నల్లమందు కర్మిట్లు కలిగి ఉన్నవారి సంఖ్య క్రమంగా తగ్గించబడుతున్నదని తెలిపారు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో. (యు-పి-ఐ)

డయ్యూ ప్రజలపై సైనిక పన్ను

రాజ్‌కోట్, సెప్టెం 22

1956 జనవరిమండి డయ్యూ ప్రజలపై సైనికపన్ను వేయబడుతుందని తెలుస్తున్నది.

పోర్చుగీసు సైనిక ప్రధానాధికారి ఇటీవల డయ్యూపర్యటనలో స్థానిక అధికారులకు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచియుటకు వివిధపన్నులను వేయుటలేదనీ సలహాఇచ్చారు అందులో ఇది ఒకటి. యు-పి-ఐ

గోవా విమోచననిధి

హయిద్రాబాద్, సెప్టెంబరు 22

అఖిలపక్ష గోవాఆమోదచవనమితి హయిద్రాబాదు శాఖవారు ఇప్పటికి గోవాఅధికారి రు 3736-13-10 లు పంపిరిందగమిగాను. దీనిలో రు 2535-15-6లు నత్యాగ్రహుల రాకపోకల ఖర్చులకు పైలటీకెట్లకు వినియోగం కాగా మరొక రు 1200-14-4 లు నిలువ ఉన్నాయి.

బొమ్మకంటికి బొప్పికట్టు

ఖమ్మం డి. సి. సి. అధ్యక్షుడుగా శ్రీ కొలిపాక కిషన్‌రావు ఎన్నిక

ఖమ్మం, సెప్టెం 22

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడుగా శ్రీ కొలిపాక కిషన్‌రావుగారు ఎన్నికయినారు. ఈ స్థానానికి పోటీ చేసిన బొమ్మకంటి సత్యనారాయణరావుగారుఓడిపోయారు.

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటి ఎన్నికలు ఎ-ఐ-సి-సి ప్రత్యేక ప్రతినిధి ఎ. ఎం. థామస్ ఎం. పి, అధ్యక్షతన జరిగినవి నేడు. జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌గా డా॥ సురేశ్ చంద్ర ఎం. పి వ్యవహరించారు.

ఎన్నికలకు మంగళ కార్యవర్గం, శ్రీ. వెంకట్రామరావు ఉపాధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, హీరాలాల్ మోరియా కార్యదర్శులు.

పన్నెండుమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు. (ఎ.ఎన్.ఎస్)

నాగర్ కర్నూలు టి. సి. సి. ఎన్నికలు

హయిద్రాబాద్, సెప్టెం 22

మిర్జా మహమూద్ బేగ్ నిన్న జరిపిన నాగర్‌కర్నూలు తాలూకా కాంగ్రెస్ కమిటి ఎన్నికల ఫలితాలు ఈవిధంగా ఉన్నవి. ఈ ఎన్నికల నిర్వహణకై థామస్ వీరిని ప్రత్యేకంగా నియోగించారు.

అధ్యక్షులు శ్రీ. రాజచంద్రారెడ్డి ఉపాధ్యక్షులు ఫరీదొద్దీన్ కార్యదర్శి పి. నారాయణరావు సహాయ కార్యదర్శి శ్రీమతి నర్మదాబాయి సభ్యులు శ్రీ. జనార్దన్‌రెడ్డి, చంద్రశేఖరయ్య, పి. వీరన్న, రామారావు, లక్ష్మారెడ్డి, జిల్లాకాంగ్రెస్ కమిటి ప్రతినిధులుగా ఈదినవారు ఎన్నికయినారు:- శ్రీ. జనార్దనరెడ్డి పి. నారాయణరావు, శ్రీ రాజచంద్రారెడ్డి, ఫరీదొద్దీన్, చంద్రశేఖరయ్య, శ్రీమతి నర్మదాబాయి. (యు-పి-ఐ)

ఐక్య రాజ్య సమితి

ఐక్యరాజ్యసమితి, సెప్టెం 22

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో నిన్న యీదినవ కమిటీల అధ్యక్షులు ఎన్నికయిన్నారు:

రాజకీయసంఘం: వాషింగ్టన్‌లోని న్యూజీలాండ్ రాయబారి, న్యూజీలాండ్ ప్రతినిధియగు లెస్లీముర్రో.

ప్రత్యేకఅడ్‌హాక్ రాజకీయసంఘం: కాయిలాండ్ విదేశాంగమంత్రి ప్రిన్స్ వాన్‌దైకయాకన.

ఆర్థికసంఘం: ఎర్నెస్టు చాబెట్ (హైతి)

ధర్మకర్తృత్వ సంఘం: మెక్సికో ప్రతినిధిలా సియానోబెల్లాంకర్బాన్.

బడ్జెట్ కమిటీ: హాన్స్‌ఎంగెల్ (నార్వే).

దుర్గాపూర్‌లో ఉక్కుకర్మాగారం

కేంద్ర ప్రభుత్వ అంగీకారం

కలకత్తా, సెప్టెంబర్ 22

ఇండియాలో మూడవ ఉక్కుకర్మాగారస్థాపనకు ఇర్వాన్‌లోనిదుర్గాపూర్‌ను కేంద్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నిన్న ఢిల్లీ మండి ఇక్కడికి రాగానే తెలిపారు.

బ్రిటిష్ నిపుణుల సంఘం అనేకస్థలాలను పరిశీలించి దుర్గాపూర్‌కు ప్రాధాన్యంఇచ్చిందట. ఈసిఫారసును కేంద్రం ఆమోదించింది.

ఒరిస్సాలో ప్రధాని నెహ్రూ

వరద పరిస్థితుల విచారణ

కటక్, సెప్టెంబర్ 22

పండితజయం శిల్లీనండి ప్రధాని నెహ్రూ ఒరిస్సాలోని వరదల పరిస్థితిని స్వయంగా విచారించుటకై ఇక్కడికి వచ్చారు. పిపిలి వద్ద కేంద్ర పరిశ్రమల మంత్రి నిత్యానందకానూంగో కలవు.

ఒరిస్సా గవర్నర్ పి.ఎస్. కుమారస్వామిరాజా ప్రధానికి విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షులు యు-ఎన్-ఢేబర్, ఎ-ఐ-సి-సి ప్రధానకార్యదర్శి శ్రీయుతనారాయణ అగర్వాల్ విమానాశ్రయంలో నెహ్రూను అభినందించారు. ప్రధాని రాజభవనకు చేరుకోగానే వరదల నిరోధక నిపుణులతో సంప్రదించారు. (యు-పి-ఐ)

ఆంధ్ర రాజకీయ మహాసభ

నెహ్రూచే ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెం 22

ఆంధ్ర రాష్ట్రీయ రాజకీయ మహాసభ డిసెంబరు 3వ వారంలో గుంటూరులో జరుగుతుంది. జిల్లాకాంగ్రెసు కమిటీలో అధికసంఖ్యాకులు ఓటు చేసిన ఉపముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి దీనికి అధ్యక్షత వహించగలరు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపనచేయడానికి వస్తున్నప్రధాని నెహ్రూ ఈరాజకీయ మహాసభకు శ్రీకారంభోత్సవం చేస్తారు.

ఈవిషయాలను ఆంధ్ర పదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ అల్లూరినరసింహనారాయణరాజాగారు చెల్లడిస్తూ అక్టోబరు 6వ తేదీన విజయవాడలో జరిగే ఎ-పి-సి-సి- కార్యవర్గసమావేశంలో రాజకీయమహాసభ ఆహ్వానసంఘం, "కాంగ్రెసు సందేశ్" తెలుగు వారపత్రిక ప్రచురణ, ప్రభుత్వ కొత్త పన్నుల ప్రతిపాదనలుచర్చకువస్తాయి.

మొరాక్కో, దక్షిణాఫ్రికా సమస్యలు

ఐక్యరాజ్యసమితి చర్చకు సారధ్యసంఘం అంగీకారం

ఐక్యరాజ్యసమితి, సెప్టెం 22

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సారధ్యసంఘం నిన్న సమావేశమై మొరాక్కో సమస్య, నిరాయుధీకరణ సమస్య అణుశక్తి శాంతియత ప్రయోజనోపయోగ విషయం, కొరియా యుద్ధానంతర రాజకీయ సమస్యలు, దక్షిణాఫ్రికా జాతివివేచన విధానం మున్నగువాటిని చర్చకై అజెండాలో చేర్చింది.

సైప్రస్ సమస్యను గ్రీస్ ప్రతిపాదించినదాని 7 ఓట్లు ప్రతికూలంగా, 4 ఓట్లు అనుకూలంగావచ్చి వీగింది. సమస్యను ఓటు చేయలేదు.

తిరిగి శుక్రవారంనాడు సారధ్యసంఘం సమావేశమై అల్జీరియా సమస్యను అజెండాలో చేర్చాలో లేదో ఆలోచిస్తుంది. (యు-పి-ఐ)

రు 6/-లకు రిస్టువాచ్ ట

15 జాయల్స్ "Chain System" రిస్టువాచ్ కొరకు నేడే వ్రాయండి 5 సం॥ గ్యారంటి యివ్వబడును. పోస్టేజి రు. 1/- అదికము.

Standard Watch Co.
Jamma Masjid, Delhi-6.

పురుషులతో సమాన హక్కు

స్త్రీలకు అవసరమని శ్రీమతి ఇందిరాగాంధి

భూసావల్, సెప్టెం 22

"పురుషులతోపాటు స్త్రీలకు కూడ సమానహక్కులు ఇవ్వకపోతే జాతి పురోగమించదు." అని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు, ఎ.ఐ.సి.సి.ల సభ్యురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ ఒకబహిరంగసభలో మాట్లాడుతూ పేర్కొన్నది.

శ్రీమతి ఇందిరాగాంధి మహారాష్ట్రదర్శనకొరకు వస్తూ ఇక్కడికివచ్చిం

మహిళలు ఇళ్ళల్లో కూడుపోతుం డా బహిరంగంగా పెద్దల ప్రపంచం లోకివచ్చి నిర్మాణకార్యక్రమాల్లో పాల్గొనవలసిందని ఆమె ఉద్బోధించింది. భారతీయ మహిళల్లో /ఇంకా శ్రద్ధా విధానంపోనందుకు ఆమె విచారాన్ని వెల్లడించింది. పాతపద్ధతులన్నీ వదిలిపెట్టి మహిళలు పురుషులతోపాటు సమానంగా సాంఘికాభ్యుదయానికి పాటుపడాలని ఆమెకోరింది.

టెలివిజన్ కేంద్రంగా మాస్కో

సోవియట్ రష్యా మూడేళ్ళ పథకం

మాస్కో, సెప్టెం 22

మాస్కోను అత్యంత నవీన అత్యంత ప్రతిభావంతమైన టెలివిజన్ కేంద్రంగా చేయడానికి ఒక మూడేళ్ళ ప్రణాళికను సోవియట్ రష్యా నిన్న ప్రకటించింది.

ఈ ప్రణాళిక ప్రకారం మాస్కోలో రెండు తెలుపునలుపులోను, మరొక టి.వి.లు ఉన్నట్లు మాస్కోలో ఒకేసారి ఫ్రాన్స్ మిషనులు ఏర్పాటుతాయి. 11 క్రొత్త టెలివిజన్ స్టేషన్లు నిర్మింపబడుతాయి. ఈ కేంద్రానికి 300 మీటర్ల (కెయ్యి అడుగులు) ఎత్తున ట్రాన్స్‌మిటింగ్ సెట్టు ఎక్కువ ఫ్రీక్వెన్సీగల రేడియో ఏర్పాటవుతాయి. (యు.పి.ఐ)

డన్‌లప్

ట్రాన్స్‌మిషన్ బెల్టింగ్

చదరపు అంచు

మితవ్యయంతో అంచులు అరగకుండా, చిక్కులేవీ లేక, కచ్చితంగా పనిచేయునట్లు ప్రత్యేకంగా నిర్మింపబడ్డాయి. హై స్పీడ్, హెవీ డ్రైవులకు ఉత్తమమైనవి.

స్టాక్టు:

బాట్లిబాయ్ & కంపెని,
(హైద్రాబాద్) లిమిటెడ్.
రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్.

DRAX-5B78

సఫేద్ బియ్యం

పచ్చి బియ్యం సఫేద్‌గా పాలిషు వచ్చుటకు పాలిషింగుకొన్సు పు వయోగించుడు.

చోడే అప్పారావు

యింజనీరింగు వర్క్సు,
పో. బా. నెం. 8 రు,
కాకినాడ.

సుస్వభ సం॥ నిజ భాద్రపద శు॥ 8
సా. 5-47 జ్యేష్ఠ సా. 5-47
రా.వ. 2-40 మొ; 4 26 వరకు.

లక్ష్మి - నారాయణ

సమాజం నారాయణ స్వరూపం. ఇక లక్ష్మి అక్కడకు చేరుకోవలసిందేగదా ఇందుకై యెవ్వరు భయపడ నవసరము లేదు.

మనం ఒక సుందర సమాజ రచనకై పూనుకున్నాము. దాని పునాది భూమి సమస్య. భూమి అందరిది. ఈ మాట నే నేను తెలియజేస్తున్నాను.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరు 23 శుక్రవారము

గ్రంథాలయాల అభివృద్ధి

హైద్రాబాద్ స్టేటులో అందులో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో గ్రంథాలయాలకేమీ కొదువ లేదు. నిజాం ప్రభుత్వం నియమించిన రాజకీయ నిర్బంధాల వల్ల తెలంగాణాలో రాజకీయోద్యమము గ్రంథాలయోద్యమములో ప్రారంభమైందన్న విషయం అందరూ యెరిగినదే. వాని గ్రంథాలయాలు ప్రారంభించుటయందు వ్యక్తపరచబడిన ఉత్సాహం, పట్టుదల వాని నిర్వహణలో లేని కారణాన స్థాపితమైన గ్రంథాలయాలలో యే కొద్దివి మాత్రమే నజీవంగాయున్నవి. పోలీసుచర్యానంతరము రాజకీయ వాతావరణంలో కల్గిన తీవ్ర పరిణామాల ఫలితం విద్యారంగంపై బడి ప్రజల మాతృభాషాభివృద్ధికి ప్రయత్నాలు ప్రారంభమైనవి. ప్రాథమిక పాఠశాలలనుండి ఉన్నత పాఠశాలలవరకు ప్రాంతీయ భాషలు బోధనా భాషలైనవి. దానితో ప్రాంతీయ భాషలపట్ల ప్రజాదరణ దినదినం పెరుగుచున్నది. అనేక ప్రదేశాలలో వయోజన పాఠశాలలు వయోజనులకు విద్య నేర్పి వారిలో విద్యానక్తిని కల్పించినవి. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న తెనుగు పరీక్షలు ప్రజాదరణను బడసి ప్రజలకు అధికారశాలను కల్పిస్తున్నవి, ఈ కారణాలన్నింటివల్ల ప్రాంతీయ భాషల వ్యాపకం పెరిగిపోయింది. దానితోపాటు జీర్ణించిపోయిన గ్రంథాలయాలను పునరుద్ధరించవలెనను ఆసక్తి ప్రజలలో ఉద్భవించినది. అనేక గ్రంథాలయాలు పునరుద్ధరింప బడుట, క్రొత్తవి స్థాపించబడుట కాన వస్తున్నది.

ఈ విషయాలన్నింటిని గమనించి హైద్రాబాద్ ప్రభుత్వం వారు 'హైద్రాబాద్ ప్రజా గ్రంథాలయాలచట్టా'న్ని ప్రవేశపెట్టిరి. గ్రంథాలయాలకు స్థానిక సంస్థలద్వారా సహాయపడి వాని నభివృద్ధి పరచుటయే యీ చట్టంయొక్క ముఖ్యోద్దేశము. ఈ చట్టాన్ని అనుసరించి వసూలుకానున్న "లైబ్రరీసెస్" (గ్రంథాలయాలపన్ను) ద్వారా కలిగే ఆదాయం లైబ్రరీల అభివృద్ధికై వినియోగించవలసి యున్నది. స్టేట్ లైబ్రరీకౌన్సిల్ అను పేరుతో సంస్థను స్థాపించి దాని ద్వారా పని చేయవలసిన అగత్యమున్నది. ఇందులో కొందరు సభ్యులను శాసనసభ యెన్నుకోగా మిగతాసభ్యులను ప్రభుత్వము నియమించగలదు. స్టేట్ లైబ్రరీ కౌన్సిల్ ప్రారంభోత్సవము సెప్టెంబర్ 20వ తేదీన స్టేట్‌లైబ్రరీ భవనంలో జరుగునని పబ్లిక్ లైబ్రరీల డైరెక్టర్ గారు ఆహ్వానాలు పంపియుండిరి. ఇవి వత్రికలవారికైనా అందలేదు. ప్రారంభోత్సవం జరిగినదీ లేనిదీ తెలియరాలేదు. స్టేటులైబ్రరీకౌన్సిల్ ప్రారంభోత్సవాన్ని యింతగుప్తంగా జరిపించే అవసరమేల యేర్పడినదో అగమ్య గోచరంగా వుంది. ఇంతకూ అందులో సభ్యులెవరో ప్రకటితంకాలేదు. ఇప్పుడైనా ప్రకటిస్తే ప్రజలు సంతోషిస్తారు. అట్లు ప్రకటించుట అవసరం లేదనుకొంటే విద్యాశాఖా మాత్యులు భావిస్తే అది వేరు విషయం.

అఖిల హైద్రాబాద్ గ్రంథాలయాల ద్వితీయ మహాసభ డిసెంబర్‌లో జరుగనున్నట్లు ప్రకటితమైంది. హైద్రాబాద్ స్టేటులో గ్రంథాలయోద్యమాన్ని యెట్లా వ్యాపింపజేయవలెనన్న విషయం యీ మహాసభలో చర్చకు రాగలదు. ఈ మహాసభతో పాటు తెలంగాణా గ్రంథాలయ సంఘం గ్రంథాలయాల సమస్యలను పరిశీలించి వానికి తోడ్పడవలసి యున్నది.

పంచశీలకు లావోస్ కట్టుబడి

లావోస్ యువరాజబృందానికి ఢిల్లీలో విడ్కోలు

న్యూఢిల్లీ, సెప్టెం 22

లావోస్‌యువరాజు, లావోస్‌ప్రధానమంత్రి భారతప్రధాని నెహ్రూతో లావోస్‌లోని పరిస్థితిపై చర్చలు జరిపి నిన్ననే తమదేశానికి బయలు దేరారు. జెనీవ ఒడంబడికను లావోస్‌లో అమలుజరుపడంలో వచ్చిన కష్టనష్టాలను వారు వర్ణించినట్లు తెలుస్తున్నది.

జెనీవా ఒడంబడిక అమలుపరచ పూర్తిగా ప్రతిజ్ఞారూ కృషిచేయాలని యీచర్చల్లో తేల్చబడింది. నెహ్రూ ప్రతిపాదించిన పంచశీల సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడానికి లావోస్‌నాయకులు అంగీకరించారు. లావోస్‌కు ఆర్థిక సాంకేతిక సహాయాన్ని ఇవ్వడానికి భారతప్రభుత్వంకూడా సంసిద్ధంగా ఉన్నట్లు ప్రధాని నెహ్రూ లావోసు నాయకులకు తెలిపారు.

లావోస్ నాయకులు నిన్న న్యూఢిల్లీలో పర్యటించారు. వారికి ప్రధాని నెహ్రూ తదితరులు వీడ్కోలిచ్చారు. వారు మహారనపూర్ బెళ్ళి అక్కడినుండి కాశ్మీరుపై హెలికాప్టర్ బెళ్ళారు. అగ్రఫాని, చిత్రరంజన్ మీదుగా వారు కలకత్తాచేరి లావోస్ వెళ్ళిపోతారు

బిహార్ విద్యార్థులకు ప్రధాని సహాయం

పాట్నా, సెప్టెం 22

బిహార్ వరదప్రాంతాల్లోని విద్యార్థుల సహాయార్థై భారత ప్రధాని నెహ్రూ పాట్నా, బిహార్ విశ్వవిద్యాలయాల ఛాన్సిలర్ (బిహార్ గవర్నర్) శ్రీ ఆర్. ఆర్. దివాకర్‌కు ప్రధానమంత్రీయ సహాయనిధికుండి రు. 20 వేలు పంపారు. ఈ ధనాన్ని విద్యార్థులకు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు పంచుతారు.

అజ్ఞాన నిర్మూలన

ప్రజాస్వామ్య విజయానికి అత్యవసరమని నయ్యదలీ అక్బర్

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

"ప్రజాస్వామ్యానికి నిరక్షరాస్యత గొప్ప ప్రమాదకారి" అని నిన్న స్టేట్లీ కరల్స్ హైస్కూలు అసెంబ్లీహాలులో ఉస్మానియా విశ్వవిద్యాలయ వైజ్ఞానిక కళాశాల విస్తరణ సర్వీసులశాఖ వారేర్పాటు చేసిన ఉపన్యాస కార్యక్రమాల్లో మొదటి ఉపన్యాసం ఇస్తూ విద్యావేత్త నయ్యద్ అలీ అక్బర్ అన్నారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త దీనికి అధ్యక్షత వహించారు.

ప్రొ॥ లాస్కీని ఉదహరిస్తూ నయ్యద్ అలీఅక్బర్ ప్రజాస్వామ్యంలో కనిపించే లోపాలన్నీ ప్రజాస్వామ్యాన్ని సరిగా అర్థం చేసుకోనందువల్ల ఏర్పడేవనీ, కాగా అజ్ఞానాన్ని నిర్మూలించడమంటే లోపాలను నిర్మూలించడమేనని అన్నారు. ఓటర్లు విద్యావంతులు కాని దే బాధ్యతాయుత ప్రభుత్వం అంటూ విస్పష్టమని ఆయన తెలిపారు.

"కాను ఒకరిమీద, మరొకరు తన మీద ఆధారపడి ఉండడం తప్పదని గ్రహించి పౌరస్వత్వ బాధ్యతలను గుర్తెరగడానికి ప్రతివ్యక్తికి విద్యఅవసరం సమస్యలను అవగతం చేసుకోడానికి పౌరులు విద్యావంతులై ఉండాలి. స్వయంగా సమస్యలకు పరిష్కారమార్గాలు ఆలోచించగలగడం పంచిపెడ్డలు నిర్ధారించుకోగలుగడం వారికిఅవసరం. విద్య వ్యక్తిఅభివృద్ధికి ఆరక్షణ తనపౌర బాధ్యతలను నిర్వహించడానికి అనుకూలతను సాధించినదిగా ఉండాలి. జీవనగతులకు, ప్రజాస్వామ్యానికి సంబంధించిన స్వాతంత్ర్యం, సహకారం, ప్రశిక్షణ, బాధ్యతలను గురించిన సిద్ధాంతాలను ఆధారపరచుకొని పాఠశాలల్లోకళాశాలల్లో విద్యనభ్యసించాలి. పౌరస్వత్వ బాధ్యతలను నిర్వర్తించడానికి పాఠశాలలోని పాఠాలు చాలవు. అందువల్ల ఆటపాటలు, స్కౌటింగ్, పౌరస్వత్వ వక్తృత్వ యానియన్లు, విద్యావిషయిక పర్యటనలు మున్నగు వాటిని విద్యార్థులకు ఏర్పాటుచేయాలి. ఈ సౌకర్యాలు అన్ని తరగతులవిద్యార్థులకు అందు బాటులో ఉండేట్లు ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. ప్రతి విద్యాసంస్థ, ప్రతిటీచరు విద్యార్థులకు కృషి నైపుణ్యాన్ని విజ్ఞానాన్ని అందజేయాలి."

రాజకీయ ఖైదీల విడుదల

బ్యూనోస్‌ఐర్స్, సెప్టెం 22

ఇక్కడ కూడిన మిలటరీ ప్రభుత్వం ఏర్పాటుతో జైళ్ళలోనున్న రాజకీయఖైదీలందరూ విడుదలఅయ్యారు.

చెరకు ఉత్పత్తి దారులకు బోనస్

మణుగురుకు రు: 1-3-3లుఇవ్వ నిశ్చయం

నిజామాబాద్, సెప్టెం 22

నిజామాబాద్‌జిల్లా చెరకు ఉత్పత్తి దారుల సంఘ ప్రతినిధివర్గం- శ్రీయుతులు సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, లక్ష్మీచంద్, పట్టాభిరామారావు, బాలయ్యగార్లు- ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్‌ను పందదార ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరును మూడు రోజులక్రితం హైద్రాబాద్‌లో కలుసుకొని 1953-54 సంవత్సరానికి చెరకు ఉత్పత్తిదారులకు బోనస్ సౌకర్యాన్ని గురించి మాట్లాడారు.

శ్రీ ఎస్.ఎల్.శాస్త్రి (ఎం.ఎల్.సి.) కూడా మంత్రిని ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరును కలిశారు.

మేనేజిమెంటువారు మణుగురు రు. 0-3.3 లు చెరకు ఉత్పత్తిదారులకు బోనస్‌గా ఇవ్వ నిశ్చయించిందనడం త్వరలో అధికార ప్రకటన వెలువడుతుంది.

కమ్యూనిటీ ప్రాజెక్టు కృషి

నల్గొండ జిల్లామండి కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారుల బృందం ఒకటి బస్వాడా, బోధన్, నిజామాబాద్ లలో పర్యటించింది. కమ్యూనిటీ ప్రాజెక్టుకృషి వివిధ గ్రామాల్లో ఎలా సాగుతున్నదీ యీ బృందం పరిశీలించింది. నిజామాబాద్, నల్గొండజిల్లాల కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారుల సంయుక్త సమావేశం ఏర్పాటైంది. నాల్గురోజుల పర్యటన తర్వాత యీ బృందం నిజామాబాద్ చేరుకుంది.

ఆర్య కన్యాగురుకులానికై భూదానం

అనంతగిరిలోని ఆర్యకన్యా గురుకులానికి భూదానంగా శ్రీ ధర్మారెడ్డి (ముక్దం కొత్వాలి), దేవూరు నరసయ్య (జాలాల్ పూర్)గార్లు వరుసగా ఎకరా 17 సెంట్లు, ఎకరా 9 సెంట్లు విరాళమిచ్చారు.

సహకార బ్యాంకు

ఆదివారం సాయంత్రం కలెక్టరు నయ్యదలీ అధ్యక్షతన నిజామాబాద్ సహకార కేంద్ర బ్యాంకు సర్వసభ్య సమావేశం జరిగి 1955 55 కు అధ్యక్షుడుగా కలెక్టరు, ఉపాధ్యక్షుడుగా కాశీనాథరావు మూపల్కార్, ప్రధాన కార్యదర్శిగా అచ్చారావు దేశముఖ్ మరి 11మంది కార్యవర్గసభ్యులు ఎన్నుకోబడ్డారు.

(ఎ-ఎఫ్-ఎస్)

యోగిని వెనుక భోగపరులు, కుట్రదారుల ముఠా

అహ్మదాబాద్ లో ఒకని అరెస్టు

అహ్మదాబాద్, సెప్టెం 22

మహిమలుచూపి కోరినది ప్రసాదించగలశక్తి ఉన్నట్లు పేరు పొందిన 'అమీనా'అను ఒకముస్లింయోగిని పెద్ద మొత్తంలో ధనం మోసగించి పొందేందుకు వినియోగపడుతున్న నేరానికి అమీనా నన్నిహితుడైన నసూమియా బతైరా అనువ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

అమీనా అనలు విచ్చగత్తె. ఆమె కొందరు ముస్లింల ప్రాపుతో ప్రజలను మోసగించి పెద్దయెత్తున ధనాన్ని పొందేందుకు అనువుగా యోగిని వేషంధరించింది. ఆమెకీర్తి నలుదిశలా వ్రాకింది. భక్తులవస్తే వారికి అమీనా విలువగల వస్తువులేవో 'వాత్సల్య'పూర్వకంగా ఇచ్చేది. ఇకంతా కంద్రగోళంగా ఉందని పోలీసులు అనుమానపడి విచారణలుజరిపి యిదంతా మోసగాండ్ర ముఠా అని తేల్చుకున్నారు. అమీనాకు నన్నిహితంగాఉండి యీ మోసపు ఆటలో ప్రధానపాత్ర నిర్వహించే నసూమియా బతైరాఅను నాతనిని పోలీసులు అరెస్టుచేశారు.

పాకిస్థాన్‌లో రీ నెలలక్రితం చనిపోయిన ఒక భక్తుని సోదరుని తిరిగి బ్రతికిస్తానని చెప్పి అమీనా ఆ భక్తుని పద్దుకుండి రు. 8154 లుగ్రహించిందనట. ఇలాగే యీ ముఠా అనేక మందిని మోసగిస్తున్నదట.

కాలరీ ప్రాంతంలో పోలీసు కాల్పులు

ఇరువురికి గాయాలు

కలకత్తా, సెప్టెం 22

గత రాత్రి రాణీగంజ్ పోలీసు స్టేషన్ అధ్వరణలోగల కాలరీలో పోలీసుల కాల్పులుసాగించగా ఇద్దరు గాయపడినారు.

ఈ కాలరీ ప్రాంతంలో కొందరు దుండగులు తమ పనికి పూనుకొనగా వారిని పోలీసులు బెదిరించి అక్కడికి 20 మైళ్ళ దూరంలోగల బ్రిదేశంలో పట్టుకొన్నారు. దుండగులు పారిపోతూ పోలీసులపై ఇనుప రోసలతో ఎదురొక్కారని, రాళ్ళురువ్వారు. అప్పుడు పోలీసుల కాల్పులు సాగించగాదుండగులు పారిపోయారు.

శ్రీ కొండపల్లి శేషగిరిరావుగారి చిత్రాలు

గురువారంనాడు పబ్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పావిలియన్‌లో తెలంగాణ ప్రముఖ చిత్రకారులగు శ్రీ కొండపల్లి శేషగిరిరావుగారి చిత్రకళా ప్రదర్శనానికి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్రదర్శనాన్ని ఆంధ్రసారస్వత పరిషత్తు, హైద్రాబాద్ ఆర్టు సొసైటీవారు ఏర్పాటుచేశారు. ఈ పైచిత్రాలు ఆ ప్రదర్శనలోనివి. (ఎడమ) "పత్రాలూ, పుష్పాలూ", (కుడి) "కుమారస్వామి దంపతులు" (దిగువ) "తల్లి - బిడ్డ"

బల్లారి సమస్య తిరుగతోడవద్దు

అధికారులకు మైసూరు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బెంగుళూరు, సెప్టెంబరు 22

ఒకసారి నిర్ణయింపబడిన బళ్ళారి సమస్యను మళ్ళీ అనిశ్చిత సమస్యగా మార్చివేయటంలో ఉద్దేశాలకు స్వార్థులకు కావిప్పవలదని యీవిషయంలో నిర్ణేతలు ఎవరైతేవారికి నేను విజ్ఞప్తిచేస్తున్నానని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య ఇక్కడ ఒకవిద్యార్థుల సభలో మాట్లాడుతూ అన్నారు.

ఏవో ప్రాంతాన్ని మనదికాకపోయినా బుట్టలో వేసుకోవాలన్నతత్వంతో నేనీ మాటఅనడంలేదంటూ హనుమంతయ్య మైసూరు రాష్ట్రానికి మరో జిల్లా చేరిందంటే అనందించి ఒప్పుకునేవారిలో నేనొకణ్ణి కాదన్నారు. మళ్ళీ ఒక సమస్యను తిరుగతోడడం వల్ల విస్పష్టదేశాలు స్వార్థులు చెరగకుండా ఉండేందుకే తానికోంకణోరుకున్నానని బళ్ళారి ప్రాంతంలో యీ సమస్యమీదనే రెండు మూడుసార్లు హింసాప్రవృత్తి కూడా జరిగినట్లు మనకు తెలుసునని అనుకపోర్కొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ ఉపఎన్నిక

హైద్రాబాద్, సెప్టెంబర్ 21

శ్రీయూనిక్ చంద్ వహాడె (కాం) అనర్హతవలన రాష్ట్ర శాసనసభకు ఏర్పడిన కాళీని పూరించడానికి గాను ఔరంగాబాదు జిల్లా పుల్మరి నియోజకవర్గంనుండి జరిగే ఉపఎన్నికకు తేదీలు ప్రకటించబడినవి.

నామినేషన్లు దాఖలుచేయడానికి ఆఖరుతేదీ 1955 అక్టోబరు 1. నామినేషన్ల పరిశీలన అక్టోబరు 3, ఉపసంహరణకు తుదిగడువు అక్టోబరు 6, అవసరమైతే పోలింగ్ జరిగే తేదీనవంబరు 7.

రు. 485 కోట్ల

ప. బెంగాల్ పథకం

ప్లానింగ్ కమీషన్ ఆమోదం

కలకత్తా, సెప్టెం 22

ద్వితీయ పంచవర్షప్రణాళికలోగల పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తయారుచేసిన 485 కోట్లప్రణాళికను ప్లానింగ్ కమీషన్ ఆమోదించినట్లు ప. బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ తెలియజేశారు.

సెప్టెంబర్ 30 వ తేది
బ్రహ్మాండమైన విడుదల.
జమ్‌ఖాన్ మహల్
హైద్రాబాద్.
కమల్ ప్లాజా
హయిదరాబాద్.సికిందరాబాద్.
ఇన్సానియత్
జెమినివారి
అమోఘ చిత్రము

నేడే 3-30 గం॥ గొప్ప విడుదల.

పులకరింతల పైన పులకరింతలు పుట్టించును.
ఆదుర్దామీద ఆదుర్దా కలుగజేయును.
ఎన్నడూ చూడని ఉద్రేకములు కలిగించును.
యన్. సి. ఫిలిమ్స్ వారి
'మస్తకలందర్'
తా॥ షకీల్, మహిపాల్, రమేష్‌తాకూర్, నూర్, హెలెన్; నాజ్, తివారి, జానీవాల్కర్.
దర్శకత్వం: కిద్దార్‌కపూర్. సంగీతము; హన్సరాజ్ భేల్.

ఒకే పర్యాయము:-
రాయల్ మినర్వా క్రిష్ణ
హైద్రాబాద్. సికింద్రాబాద్. హైద్రాబాద్.
ఆటలు, సమయములు:- 3-30, 6-30, 9-30 గం॥
మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.
Screen.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శనివారం, సెప్టెంబర్ 24

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 శ్రీ. వా, 7-15 ఎమ్. వి. సంపత్‌కుమార్ 7-45 హైదరాలీ జీవరాజ్: భజన్ 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 భజన్, గీత్ 8-45 శంకర్ లాల్: సితార్ వైరవ్ 9-00 *మ 9 సార సమాప్తి.

మ॥ 12-30 *రాగధారి (భ), 12-50 మ. వా, 1-00 శ్రీ. శాంత 1-30 టి. చౌడయ్య: వయోలిన్ (భ), 1-50 శ్రీ. వా, 2-00 *ప్రసారసమాప్తి:

సా॥ 5-30 *టి. ఎన్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం (భ), 5-45 శ్రీహరి, బృందం: భజన్ 6-00 కన్నడ కార్యక్రమం (పిల్లలకు) 6-30 భావగీత్ (భ), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ భజన్: శ్రీహరి, బృందం 7-00 శ్రీ. వా, 7-15 గ్రామసీమ చాకలిండ్ల నిర్మాణానికి ఒక పథకము వ్యవసాయదారులనుండి ఈ వారపు లేఖ వార్తలు, అభిప్రాయాలు 7-45 క.వా, 8-00 పుస్తకసమీక్ష (ఆంగ్లం) 8-15 భజన్, గీత్ 8-30 హైదరాలీ జీవరాజ్: భజన్ 8-45 గీత్: భజన్ 9-00 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) శాస్త్రీయసంగీతము టి. టి. బోసి: సితార్ 11-00 *ప్రసారసమాప్తి.

వారపేట్ వ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారు రేట్లు)
హుజూర్‌నగర్ 22-9-55

120 శేర్ల పల్లా ఒక్కంటికి	
జొన్నబియ్యం	38-0-0 40-0-0
సెంబర్లు	42-0-0 43-0-0
సాంబర్లు	48-0-0 50-0-0
నూకలు	25-0-0 30-0-0
గోటిబియ్యం	33-8-0 35-0-0
కందులు పెద్దవి	32-8-0 33-4-0
పిసుములు	32-8-0 33-4 0
లంకలు	27-8-0 28-0-0
పెసలు	25-0-0 30-0-0
తెల్లం	20-0-0 33-0-0
తెల్లజొన్నలు	22-0-0 25-0-0
మిరప కాయలు	95-0-0 155-0-0
పసుపు	180-0-0 215-0-0
పెసుర్లు	23-3-0 25-8-0
ఉల్లిగడ్డ కొత్తది	15-0-0 17-0-0
ఉల్లిగడ్డ పాతది	23-0-0 25-0-0
చింతపండు	25-0-0 31-0-0
కరుపులు	26-0-0 27-8-0
తెల్లనువ్వులు	65-0-0 75-0-0
ఇలాతివలు కుచిన్నది (నం॥1కి)	36-4-0
బోధనశక్కరి (నం॥ 1 కి)	87-8-0
ఆముదాలు	31-0-0
పెద్దకందిపప్పు	46-0-0 47-0-0
చిన్న కందిపప్పు	43-8-0 44-0-0
శనగపప్పు	37-0-0 38-0 0
పెసరపప్పు	42-0-0 45-0 0
మినుపప్పు	55-0-0
అంకపిండి	37-0-0
16 శేర్ల మణుము	
ధనియాలు	10-0-0 11-8-0
జీలకర్ర	4-8-0 6-0-0
12½ శేర్ల మణుము	
ఆల్లం	2-0-0 3-0-0
ఉల్లిగడ్డ	2-8-0 4-0-0
పుల్కనూనె	10-4-0 10-6-0
40 శేర్ల మణుము	
నెయ్యి	95-0-0 115-0-0

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘులు గారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్‌బజారు- హైద, టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

బంగారము-	మూస) 1తు॥	94- 8-0
అశోక చీఫ్		94-14-0
నవరత్న-		61- 8-0
వెండి-	100 తు॥కు	164- 8-0
చిల్లర	1 తు॥	1-10-6

ఆంధ్ర నాటక కళా పరిషత్తు

వార్షికోత్సవములు

హైదరాబాదు, సెప్టెం 22

ఈసంవత్సరం అక్టోబరు నెల 21, 22, 23, 24 తేదీలలో 19 వ ఆంధ్ర నాటక కళా పరిషత్తు వార్షికోత్సవములు హైదరాబాదు నగరమున జరుగనున్నవి. గడచిన ముప్పది సంవత్సరములనుండి తెలుగు దేశమున నాటకకళా పరిషత్తు కేవలము నటకులను ప్రోత్సహించుటయేగాక ప్రముఖ నాటకరచయితలను, నృత్య, నాటక, చలనచిత్ర కళా కారులను సన్మానించుచు నాట్యకళాసంస్థల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుచున్నది. ప్రతిసంవత్సరము నాటికలు, నాటకముల పోటీలు జరిపించి ఉత్తమ నాటకములకు, నాటికలకు, ఉత్తమ నటకులకు, ఉత్తమ నాటక రచయితలకు బహుమతుల నొసంగుచున్నది.

ఈమారు హైదరాబాదు నగరమున జరుగనున్న పరిషత్తు వార్షికోత్సవముల వలన తెలంగాణా నాట్య రంగమున నూతనోత్తేజనము కలుగగలదనియాశ, అనేకమంది నటకులకు, నాటక నటులకు ప్రోత్సాహము లభించగలదనియాశ ఆశించబడుచున్నది.

ఈఉత్సవముల సందర్భమున అనుకుతక్కువగాని నాటకములు, అనుకుతక్కువగాని నాటికలు ప్రదర్శింపబడగలవు. తలుపుకు పండితులు, నటకులు ఉపన్యసించగలరు.

శ్రీమంతులాల వేంకటేశ్వర రావు గారి నాటకచేరీ ఖండఖండాంతరములలో ప్రసిద్ధిచెందిన శ్రీయుత తారాచారిగారి భారతనాట్య ప్రదర్శనము మరియు ప్రసిద్ధ నటకులచే ప్రదర్శింపబడు రెండు నాటకప్రదర్శనములు కూడా ఉండగలవు.

ఆహ్వానసంఘ సభ్యత్వపు రుసుము రు. 100, రు.50, రు. 25, రు. 15. లుగానిర్ణయించబడినది. మొదటిరెండుతరగతుల ఆహ్వానసంఘసభ్యులు అన్నిప్రదర్శనములకు ఉచితముగా చూడవచ్చును. ఇంతేగాక వారికి ఆయాప్రదర్శనములకు వేరువేరుగా నిర్ణయించబడిన టిక్కెట్లలో మొదటి రెండుతరగతులకు రెండు టిక్కెట్లవరకు నగదధరకు లభించగలవు మూడు, నాలుగుతరగతుల ఆహ్వాన సంఘసభ్యులు ప్రసిద్ధ నటులచే ప్రదర్శింపబడు నాటకములకు తప్ప మిగతా అన్ని ప్రదర్శనములకు ఉచితముగా హాజరుకావచ్చును. ప్రత్యేక నాటకములకు నిర్ణయించబడినటిక్కెట్లు వారికి పరముధరకు లభించగలవు.

సంగీత నృత్య కార్యక్రమాలకు వేరువేరుగా రోజువారీ టిక్కెట్లు: రు. 25, 15, 10, 5, 3, 2 లు. ప్రత్యేక నాటకములకు టిక్కెట్లు: రు. 10, 5 3, 2. ముగ్గురు కూర్చొనుటకు అవకాశం కలిగిన ప్రత్యేకస్థానం అన్నిప్రదర్శనములకు కలిపి రు. 175.

నేడే సా॥ 2-30 బ్రహ్మాండమైన విడుదల.
ఇంత ఘనమైన చిత్రమును ఇదివరలో ఎన్నడూ చూడలేదు.
ఆర్. కె. ఫిలిమ్స్ వారి "శ్రీ420"

తారాగణము:— నర్గీస్, రాజ్‌కపూర్, నాదిరా, నిమ్మో, కుమార్, లలితపవర్.
దర్శకత్వం:- రాజ్‌కపూర్. సంగీతము:- శంకర్‌జైకిషన్. కథ:- కె. ఎ. అబ్బాస్.
ఒకే పర్యాయము:— దిల్‌షాద్ ★ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటల సమయములు:- 2-30; 6-0; 9-30 గం॥ ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.
(Cima)



9 వ మహత్తర వారము
దేవ్ ఆనంద్ చాల భయంకరముగా నటించినాడు.
ఫిలిమ్‌స్థాన్ వారి
"ముసీంజీ"
తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.
దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.
సంగీతము:- యస్. డి. బర్మన్.
అశోక్ పుత్లీబావులి, హైద్రాబాద్.
(Trupix)
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఇది గో

మీకు ప్రియమైన టామ్‌కో తల నూనె.

ఆకర్షణీయమైన ప్లాస్టిక్ సీసాలలో దొరుకుతోంది!
అదే సాటిలేని నాణ్యము— అదే అధిక పరిమాణ—
అదే తక్కువ దర.

ఇప్పుడు మీకు యిష్టమైన టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనెను కొనుక్కోవడం చాలా తేలిక. రంగురంగుల ఆకర్షణీయమైన ప్లాస్టిక్ సీసాలలో మీకొరకు గలదు. మోసగించబడక మీరు కోరే తీరులో దొరుకుతోంది. కడుగు మీకు అనువైన రకాలు కావాలనే కొనండి. ఎప్పుడు చూసినా క్రింద రక్షణపత్రికలను గమనించండి.
సముపుటపర్చ ఎప్పుడు సీసా అన్ని పాత్రలలో దొరుకుతుంది. కేవలం కొనండి.

టాటా తయారు

భారత దేశపు పెట్టుబడితో భారత నిర్వహణ క్రింద, భారత దేశములో తయారవుతున్నది.

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.
మెంబర్ ఇండియన్ పెర్ఫ్యూమ్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషన్.



ప్రభాత్ ప్రొడక్ట్స్ కంపెనీ
పోస్టు బాక్సు నెం. 511, లాంతరు 1.

ఏజంట్లు:- మోహన్ లైటు ఏజన్సీ,
రవిశంకర్ నగర్, సాగర్ (M. P.)

హైదరాబాదు ప్రభుత్వం- వాణిజ్య పరిశ్రమల శాఖ

అఖిలభారత చేతివనుల సప్తాహమునకు

డాక్టరు బి. రామకృష్ణారావుగారు
చిరాగ్ అలీ గలీలోనున్న వాణిజ్యపరిశ్రమల శాఖ
డైరెక్టరు కార్యాలయంలో

శనివారం 1955 సెప్టెంబర్ 24తేదీ

సాయంకాలం 5 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు
'చేతివని వస్తువులున్న ఇల్లే మానవాన గృహంకావాలి'
అన్ని సందర్భములలోను చేతివని వస్తువులనే వాడండి
"మీరు ఇచ్చే ప్రోత్సాహంపై రెండుకోట్ల మంది పనివారు ఆధారపడి ఉన్నారు."

ఒరిస్సా వరద బాధితులు

సహాయతా సంస్థలకు శ్రీఢేబర్ సూచన

కలకత్తా, సెప్టెం 22

ఒరిస్సా వరదబాధితులకు వ్యాపారస్తులూ, ఇతర అనధికార సంస్థలు ఏ విధంగా సాయపడజాలరో అవకాశాలున్నవో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్ శనివారం చర్చించారు.

ఇప్పటి ఒరిస్సా వరద బాధితులకు ఇవ్వాల్సిన సహాయం తాత్కాలిక లక్షణ స్థితికంటే శాశ్వతస్థితికి మారుతున్నది. ఈ సహాయతా కార్యక్రమంలో ప్రధానమైనదిగా పునరావాసమీకరణం- సహాయం జరిగినచోటనే తిరిగి జరగడం గాని ఒకోక్కప్రాంతానికి సహాయం అందక పోవడంగాని కూడదు అని శ్రీ ఢేబర్ సూచించారు.

ప్రయివేటు సంస్థలవారు ఎక్కడో మారుమూల ప్రాంతాల నుండి ఆహార ధాన్యాలుగాని ఒరిస్సా వరద ప్రాంతాలకు దగ్గర రైలుస్టేషనుకు చేర్చి అక్కడనుండి తాము సహాయతా కేంద్రాలు ఏర్పాటు చేసినచోటికి తరిగిచేరవేయడం భారమైన కార్యమేనని కాబట్టి ప్రయివేటు వ్యవస్థలు సహాయతా కార్యక్రమంలో పంపిణీకి ప్రభుత్వ ఏజంట్లుగా పనిచేస్తే బాగుంటదని శ్రీఢేబర్ అన్నారు.

నేడు శ్రీఢేబర్ స్వరాజ్యాశ్రమంలో ఒరిస్సామిత్రయజమానుల ప్రతినిధులతో, కాటన్ చేంబరు ప్రతినిధులతో కలిశారు.

ఓటు హక్కు వినియోగాన్ని నిర్బంధించాలి

న్యూఢిల్లీ, సెప్టెం 21

లోకసభలో ఎన్నికల శాసనంపై చర్చకుందర్భంగా శేషం ప్రజాస్వామ్యమంటే ఏమిటి అను విషయంమీద చర్చసాగింది.

ప్రజాస్వామ్యమంటే అనలు ఎన్నికలకు ఓటర్లు జాబితాలే అనవసరమని బిహార్ స్వతంత్ర సభ్యుడు జైసింగ్ తోరాడు. యు.పి. కాంగ్రెస్ సభ్యుడు పండిత కృష్ణచంద్రశర్మ ప్రతి ఓటరు ఓటువేయాలని నిర్బంధించాలని సూచించారు.

శ్రీశర్మకన సూచన నిలా వివరించారు: "అనుభవం ప్రకారం తెలిసినదే అంటే- ఎన్నికల్లో సగంమంది ఓటర్లు ఓట్లువేస్తున్నారు. వీరిలో 30 శాతం మాత్రమే ఏదో ఒక పక్షాన్ని ప్రభుత్వానికి తేగలుగుతున్నారు. అంటే దేశంలోని ఓటర్లలో 15 శాతమువారు మాత్రమే ఓటువేసిన పక్షం అధికారంలో ఉంటున్నది. ఇది ప్రజాస్వామ్యమా? అందువల్ల ప్రతిఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి, లేకుంటే పెనాల్టీ కట్టాలి అని శాసిస్తే అప్పుడు జరిగే ఎన్నికలవల్ల నిర్వడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వం అని పిలుస్తుంటాం."

దఫ్తర్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, మహబూబునగర్

ప్రకటన

సర్వజనులకు మరియు ముస్తాబరులకు ఇందుమూలముగా తెలియజేయునదేమనగా మామిలాల్ నీ కాపులు, చింతపండు, కరక్కాయి, కాశపుష్పం కానుపుష్పం- మరియు యెప్పటికాలవారు 1955 56 యొక్క సేకరాహక్కు తేదీ 29, 30 సెప్టెంబర్ 1955 గురువారము, శుక్రవారము ఉదయం 11 గంటలకు డివిజనల్ ఫారెస్టుఆఫీస్ మహబూబ్‌నగరములో జరుగును. కావున ఇష్టపడినవారందరు హజరాజాలో పాల్గొని బోలిచుజారు కవాయిద్ ప్రకారం చేయవచ్చును. వివరములు తరఖాస్తు పెట్టి తెలుసుకోవచ్చును.

(సం) బి.ఎన్. రెడ్డి
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, మహబూబునగర్

తాము కోరిన టువంటి స్థలము

గ్రాండ్ హర్రాజు

చిక్కడపల్లి సిమెంటురోడ్ శ్రీ బి. టి. కిష్టయ్యగారి మడిగెల వెనుక రెండు బ్లాకులు వేరువేరుగా రెండు అంతస్తులు కట్టవచ్చును. నెం. 1-1-308, 1-1-309 పొక్తా కొత్త ఇండ్లు, ఇందులో నల్లాలు లైట్లు ఫ్లష్ డ్రైనేజ్ అన్ని సౌకర్యాలు గలవి. మా కంపని ద్వారా ది/ 25-9-55 ఆదివారం ఉదయం 10 గంటలకు హర్రాజు చేయగలము.

ప్రభాత్ ల్యాండ్ అండ్ ప్రాపర్టీ అక్షనర్స్ రిజిస్టర్డ్,
పత్తర్‌గట్టి, హైదరాబాద్-(కక్కర్)

2వ వారం.

నేడే చూడండి.
మనోహర పిక్చర్స్ వారి

"మనోహర"

[తెలుగు]

శివాజీగణేశన్, సదాశివరావు, కన్నాంబ, టి.ఆర్. రాజకుమారి.

ప్యారమౌంట్ టాకీస్, సికింద్రాబాద్.

పూర్ణ రిలీజ్,

Cima.

వినాయక మహోత్సవము

అమర భారతి వార్షికోత్సవము

హైదరాబాద్, సెప్టెం 21

ఇచట సీతారాంబాగ్ వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాలలో 19, 20 తేదీలలో గణపతి మహోత్సవము, 21 అమర భారతి వార్షికోత్సవము విద్యార్థి సంఘాధ్వర్యమున విజయవంతముగా జరిగినది.

19వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ ఎన్- నరోత్తమరెడ్డి యమ్- ఏ. [గోలకొండ పత్రికా సంపాదకులు] గారి అధ్యక్షతలో సాహిత్య సమావేశము జరిగినది. శ్రీయుత నరసింహాచార్యులుగారు గణపతిమహోత్సవ ప్రాముఖ్యమును గూర్చి సంస్కృతములో మాట్లాడినారు. శ్రీ వరాయణం కృష్ణమూర్తి శాస్త్రిగారు సంస్కృత భాషాభివృద్ధికై ఆంధ్రులు చేసిన కృషిని వివరించారు.

20వ తేదీ మంగళవారము శ్రీకపిల శాస్త్రి యం- ఏ- [మాన్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్] గారి యధ్యక్షతలో సాహిత్యసమావేశము జరిగినది. తెలంగాణా మహాకవి శ్రీదాశరథిగారు ప్రాచీన నవీన కవితారీతులను గురించి యుపన్యసించిరి. అందులో నవ్యకవిత్వమును ఆస్వాదించేవారు, పరిస్థితుల ప్రభావమువల్ల కవి మనః ప్రవృత్తి విశదముగా పరిణమించినదీ ఆయవస్థలో వెలువడిన కవితా రచనను ఏ విధమైన పూర్వభూతితో అవగాహనము చేసికోవలసియుండును అనే విషయములు వివరించిరి. తర్వాత శ్రీ రఘునాథ చక్రవర్తిగారు నన్నయాది ప్రాచీనాంధ్ర మహాకవులు ఎట్టి భాషాభిమానమును పురస్కరించుకొని ఈ తెలుగు రచనకు పూనుకొన్నదీ వారి యాంధ్ర శాస్త్రాభిమానమును వివరించి ప్రకృతమున మన కవుల ఆంధ్ర భాషాభిమానమేమొక్క అవశ్యకతను విశదపరచారు.

21 వ తేదీ బుధవారం శ్రీ వల్లా దుర్గయ్య యం- ఏ. (భాదర్ ఘాట్ కళాశాలాంధ్రోపన్యాసకులు) గారి అధ్యక్షతన కవినమ్మేళనము జరిగినది. ప్రారంభకులుగా నిజాంతికులైన శ్రీరాయప్రోలు సుబ్బారావుగారు తానందున కళాశాలాన్యాకరణ పండితులు ప్రజ్ఞా శ్రీ ఖండవల్లి నరసింహశాస్త్రి గారు సభా ప్రారంభము చేసి తొలుత గణపతి మాహాత్మ్యమును సంగ్రహించి "అమర భారతి" అనే కళాశాలా మానవతి కయి కడ వార్షికోత్సవ వైభవమును సంస్కృతంలోని గంభీరముగా ఉపన్యసించిరి. సోమా, నవతనుగా చేసిన గణపతి ముందు కనిగా ఏలదేయబాలదు. అనగా చంద్రుని సూర్యునిగా కోసర్చిన గణపతి శేషని, కుబుద్ధిగా ఏలదేయలేడా? అనిపించుచోట ఉమాసహితుని (శివుని) తండ్రిగా చేసుకొన్న గణపతి మందబుద్ధిని కవీశ్వరుని చేయలేడెట్లు? అని సమస్యయింది ప్రసంగించిరి. తర్వాత కవితాగోష్ఠిలో శ్రీమాన్ రఘునాథచక్రవర్తి పాఠారంభకులు. శ్రీమాన్ ఎం. వేణుగోపాలాచార్యులు, ఎ. రాఘవాచార్యులు, కె. రామకర్ణ, యం- వరదాచార్యులుగారలు పాల్గొన్నారు-వీరు పాఠశాలా విద్యార్థులు.

తెలంగాణా మహాకవి శ్రీ మాన్ దాశరథిగారు ఆంధ్రశాస్త్రపరిషత్ అధ్యక్షులు శ్రీ దుర్గయ్యగారు ప్రేమ పరీక్ష అనే కావ్యగానమును చేశారు- మూడు దినములుగా ఖండవల్లి గోవిందశర్మ గారి ధన్యశాతములతో సభా కార్యక్రమము జయప్రదముగా ముగింపబడినది- (స్వ-బి)

మున్సిపల్ సభ్యుని ఔదార్యం

హింగోలి, సెప్టెం 21

స్థానిక మున్సిపాలిటీ సభ్యుడు వకీలు నగు జాంకర్ అనునాయన తన సిటింగ్ ఫీజును గాంధీజయంతికై స్థానిక కాంగ్రెస్ కమిటీకి విరాళంగా ఇవ్వనిచ్చాయించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు	సెప్టెం 22
ప్రారంభం	32.64
ముగింపు	32.58

The Nizam Sugar Factory Ltd.

NOTICE

In continuation of our tender notice published on the 14th instant calling for tenders for supply of sugarcane trucks, it is hereby notified that the date of submission of tender is extended until 12 noon of 26th September, 1955.

Abid Road,
Hyderabad-Dn. } MANAGING AGENT

VMA. 2/2

మీరు కొనే

వనస్పతిలో ఇప్పుడు

అదనముగా విటమిను కలదు

ప్రతి ఔన్సు 700 యూనిట్ల విటమిను 'ఎ'తో పుష్టికరముగా చేయబడినది—నేతిలో యిదే పరిమాణము విటమిను 'ఎ' కలదు

వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు యీ క్రింది ప్రకటన చేయుటకు సంతోషిస్తున్నారు:

ఈ సంఘ సభ్యులచే తయారుచేయబడుతున్న అన్ని మార్కుల వనస్పతి యిప్పుడు అదనపు విటమిను 'ఎ'తో పుష్టికరము చేయబడినది. దీని ప్రతి ఔన్సులో మొత్తము విటమిను 'ఎ' మంచి నేతిలో ఉన్నంత పరిమాణమునకు, 700 యింటర్‌నేషనల్ యూనిట్లకు ఎక్కువ చేయబడినది.

విటమిను 'ఎ' మీ దృష్టిని రక్షిస్తుంది, మామూలు చర్మరోగములు రాకుండా కాపాడుతుంది మరియు జలుబులు, అంటువ్యాధులు రాకుండా అడ్డుపడి సహాయపడుతుంది. కనుక యీ సంఘ సభ్యులు తయారుచేయుచున్న వనస్పతిని కొంటే మీకు ఉపయోగకరమైన వంటకు వాడే సాధనమే కాకుండా దివ్యమైన ఆహారపదార్థము లభిస్తోంది. ఇది మీ డబ్బుకి అధికముగా కిట్టుబాటు అగుటకు యింకా అభివృద్ధి చేయబడినది!

ఈ ప్రకటన క్రింద వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాయొక్క సభ్యుల పేర్లు, వారు తయారుచేయుచున్న ముఖ్యమైన మార్కుల పేర్లు యీయబడినవి. ఈ ప్రసిద్ధిగాంచిన కంపెనీలు తయారుచేసిన వనస్పతినే ఎల్లప్పుడూ కొనండి.



మీరు వనస్పతి కొంటూ లాభదాయకమైన పని చేస్తున్నారు
ఇది శుద్ధమైన శాక సూనెలనుండి తయారైన ఆహార పదార్థము
నాణ్యత ప్రభుత్వముచే పరీక్షింపబడినది

వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురింపబడినది

సభ్యులు	ముఖ్యమైన మార్కులు	సభ్యులు	ముఖ్యమైన మార్కులు
అహ్మద్ ఉమర్‌బాయ్	తమ్‌దా	కనుమ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	కనుమ్
అమ్రిత్ వనస్పతి కంపెనీ లిమిటెడ్	గోల్డెన్ యూరో	మార్గరీన్ & రిఫైన్డ్ ఆయిల్స్ కంపెనీ లి.	ప్రకాశ్
అమ్యుల్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్	వెజిప్రో	మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లి.	కామధేను
బీరార్ ఆయిల్ ఇండస్ట్రీస్	వనవర	మోదీ వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ	కోథారెమ్
బీరార్ స్వదేశీ వనస్పతి	ఆనంద్	మోస్కో వెజిటబుల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	తులసి
బారర్ వనస్పతి ప్రొడక్ట్స్ లిమిటెడ్	శేదియా	సైమూర్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	కాముండి
రామనగర్ వెజిటబుల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	ప్రభాత్	పాలన్‌పూర్ వెజిటబుల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	నటరాజ్
బ్రహ్మపుత్ర వనస్పతి వర్క్స్ లిమిటెడ్	విటి	రోహాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	కామధేను
డి.సి.ఎమ్. వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ వర్క్స్	వనమాల్	ఎస్. డి. వెజిటబుల్ ప్రొడక్ట్స్	గోపాల్
ఈస్ట్ ఏసియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్	ఓకె	స్నో వైట్ ఫుడ్ ప్రొడక్ట్ కంపెనీ లిమిటెడ్	బిలూన్
ఈస్ట్ కోస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	ఆశోకా	స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్	గ్రేస్
గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	వస్ట్ క్వాలిటి	శాంత ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	పశాన్
హిందూస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్	రసోయి	తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్	తుషార్
హిందూస్తాన్ వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ లి.	డాల్డా	వెజిటబుల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	ప్రకాశ్
ఇండియన్ వెజిటబుల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్	లయన్	వెజిటబుల్ విటమిన్ ఫుడ్స్ కంపెనీ లిమిటెడ్	విటగి
జగదీశ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	అమృత్	వెస్టర్న్ ఇండియా వెజిటబుల్ ప్రొడక్ట్స్ లి.	వన్‌స్టవర్

4వ సంయుక్త వారం

బాంబే ఫిలిమ్ ప్రొడక్షన్స్ వారి

'వామనావతార్'



(బలిచక్రవర్తి కథ)

తా॥ నిరువరాయ్, త్రిలోకకపూర్, ప్రభాకుమార్, సర్పూ

ప్రభాత్ హయిద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

[Trupix.] జగల్ పిక్చర్స్ విడుదల.

8వ మహత్తర వారం

సాధనా వారి

'సంతానం' (తెలుగు)

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

(Cima.) ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

లైసెన్సులేని రేడియోసెట్లు

న్యూఢిల్లీ, సెప్టెం 22

లోకసభ ప్రశ్నోత్తరాలనమయంలో డిప్యూటీ కమ్యూనికేషన్లమంత్రి తా॥ రాజబహద్దర్ దేశం మొత్తంమీద 1954 55 లో 19263 లైసెన్సులేని రేడియోసెట్లు ఉన్నట్లు తేలిందని తెలిపారు.

మరోప్రశ్నకాయన జవాబిస్తూ దేశంలో విమానయానానికి పరుగు రేట్లు అదనంగా పెంచే ఆలోచన ఇప్పట్లో ఏమీ లేదన్నారు.

డాక్టర్ల రిటైర్మెంటు గడువు పెంపుదల

న్యూఢిల్లీ, సెప్టెం 22

వైద్యులు రిటైరుకావలసిన వయస్సు గడువు 60 సంవత్సరాలకు పెంచుటకు యీ సంవత్సరంలో త్వరలోనే ఉత్తర్వులు సంపబడగలవని నేడు లోకసభ ప్రశ్నోత్తరాలనమయంలో డిప్యూటీ ఆరోగ్యమంత్రి శ్రీమతి చంద్రశేఖర్ తెలియజేశారు.

నారాయన్ అండ్ కం. వారి

'కనవనేకన్ కండ దైవం'

'పతియే ప్రత్యక్ష దైవం'

తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్- ముత్తులక్ష్మి, రామస్వామి, గేవాకలర్ నృత్యములను మొదటి పర్యాయముచూచి ఆనందించండి.

చిత్రా టాకీస్ — సికింద్రాబాదు

ఆటల సమయములు:- 2-30, 6-0, 9-30 గం॥

Famous రాజశ్రీ రిలీజ్.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.